నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 02
మే 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# బి.సిలు..దళితులు..మైనారిటీల చూపు... కాంగ్రెస్ వైపు...

**నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ )**

**వెనుక బడిన వర్గాలు, దళితులు, మైనారిటీల ఓట్లతో గెద్దెలు ఎక్కుతున్న ప్రధాన రాజకీయ పార్టీ లు వారికి టిక్కెట్లు ఇచ్చే విషయం లో వెనుకంజ వేస్తున్నాయి. దళితులకు ఓపెన్ కేటగిరి టికెట్ ఇవ్వాలంటే ఎదో నేరమో, ఘోరమో చేస్తున్నట్లు చూస్తున్నారు. ఈ సమయం లో కాంగ్రెస్ పార్టీ ఒక్క అడుగు ముందుకు వేసి కావలి అసెంబ్లీ స్థానం కు వెనుకబడిన వర్గాలకు చెందిన పొదలకూరి కళ్యాణ్ కు, నెల్లూరు పార్లమెంట్ స్థానం మాజీ కలెక్టర్ కొప్పుల రాజు కు టిక్కెట్లు ఇచ్చి ఆ వర్గాల మన్ననలు పొందుతుంది.**







**-చాపకింద నీరులా పొదలకూరి కళ్యాణ్**
**-ప్రధాన పార్టీ లకు తలపోటు**
**- పెద్దల సభలకు సిద్ధం.**

కావలి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గా పొదలకూరి కళ్యాణ్, పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల రాజులు ఎన్నికల ప్రచారం ను ముమ్మరం చేశారు. ఇరువురు కలిసి అన్నీ వర్గాల ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తూ వెళ్ళుతున్నారు.

**చాప కింద నీరులా కళ్యాణ్..........**

కావలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్ తన ప్రచారాన్ని చాప కింద నీరులా చేస్తున్నారు. పగలు నియోజకవర్గం లో పర్యటిస్తూ, రాత్రి సమయం లో మాత్రం బి. సి. నేతలను, దళిత నేతలను ,మైనారిటీ నేతలను కలిసి తనకు మద్దతూ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తుండడం తో కళ్యాణ్ కి కలిసి వచ్చే విషయం. ఐ.ఏ. ఎస్. ఆఫీసర్ గా నెల్లూరు జిల్లా లో పని చేసిన మాజీ ఐ. ఏ. ఎస్. అధికారి ని తన వెంట తీసుకొని వెళ్లి ఆయనకు చెందిన వారిని కలుస్తూ తమ ఇద్దరికీ ఓట్లు వేసి గెలిపించాలని కావలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్ కోరుతున్నారు.

**ప్రధాన పార్టీ లకు తలపోటు.......**

కావలి నియోజకవర్గం లోని వైస్సార్సీపీ, తెలుగుదేశం పార్టీ లకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్ తలపోటు గా మారారు. కాంగ్రెస్ పార్టీ దళితులకు, బి. సి.లకు, మైనారిటీలకు చేసిన మంచి గురించి వివరిస్తూ వారికి దగ్గర అయ్యేందుకు పొదలకూరి కళ్యాణ్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. దీంతో పొదలకూరి కళ్యాణ్ ఏ వర్గం ఓట్లు ఎన్ని చీల్చుతారనే భయం వైస్సార్సీపీ పార్టీ అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్ రెడ్డిని, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కావ్య క్రిష్ణా రెడ్డి ని పట్టి పీడిస్తుంది. ఇప్పటికే నియోజకవర్గం లో పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతుండడం తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్ ఏ పార్టీ అభ్యర్థుల ఓట్లు చీల్చి ఆ పార్టీ పుట్టే ముంచుతారో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు.

**బ్రహ్మారథం పడుతున్న ప్రజలు........**

కావలి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్ ఏ గ్రామానికి వెళ్లినా కూడా దళితులు, వెనుకబడిన వర్గాల వారు, మైనారిటీలు బ్రహ్మ రథం పడుతున్నారు. ఆప్యాయంగా పలకరిస్తూ, పూల వర్షం కురిపిస్తున్నారు. గ్రామాలలో ఇందిరమ్మ పరిపాలన గురించి గుర్తు చేస్తూ, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖరరెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గురించి గుర్తు చేసుకొంటూ పొదలకూరి కళ్యాణ్ ని అక్కున చేర్చుకొంటూ తమ ఓట్లు అన్నీ కాంగ్రెస్ పార్టీ కే అంటూ హామీ ఇస్తున్నారు.

**పెద్దల సభలకు సిద్ధం.........**

కావలి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పి. సి. సి.అధ్యక్షురాలు వై. ఎస్. షర్మిల సభలు ఏర్పాటు చేసే విధంగా పొదలకూరి కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారు. ఈ సభలకు భారీ జన సమీకరణ చేసి తన సత్తా చాటుకోవాలని పొదలకూరి కళ్యాణ్ భావిస్తున్నారు.

## ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్



**నెల్లూరు (మేజర్ న్యూస్)**ఓటర్లు తమ ఓటు హక్కు ఎక్కడుందో తెలుసుకోవడానికి ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ఎం. హరి నారాయణన్ చెప్పారు. బుధవారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ లో ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మే 13వ తేదీ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు పోలింగ్ జరుగుతుందన్నారు. భారత్ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఓటు హక్కు శాతాన్ని పెంచడానికి అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో నెల్లూరు నగరంలో ముఖ్యమైన ప్రాంతాల్లోమరియు మున్సిపాలిటీల్లో నియోజకవర్గ కేంద్రాలలో ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్మార్ట్ ఫోన్ లేనివారు సమీపంలోని ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు ఎక్కడుందో తెలుసుకోవచ్చు అన్నారు. ఓటర్లు తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రాల్లో ఉన్నది కూడా ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాలలో తెలుసుకోవచ్చు నన్నారు. ఈ కార్యక్రమంలో నుడా వైస్ ఛైర్మన్ టి.బాపి రెడ్డి, డి.అర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు

**- విక్రమ్ అన్న గెలుపు ద్వారా జగనన్నను ఆశీర్వదిద్దాం.**
**- మేము సైతం విక్రమ్ అన్న గెలుపుకు సిద్ధమంటున్న గ్రామస్తులు.**



**చేజర్ల( మేజర్ న్యూస్)** కులం, మతం, పార్టీ లతో సంబంధం లేకుండా జగనన్న ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు తూమాటి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం చేజర్ల మండలం, నాగులవెలటూరు గ్రామంలో వైఎస్ఆర్సిపి ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి వేణుంభాక విజయ సాయి రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ స్థానిక గ్రామ నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారానికి ముఖ్య అతిథులుగా విజయభాస్కర్ రెడ్డితో పాటు చేజర్ల మండల వైఎస్సార్సీపీ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం

మిగతా 4లో

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బాబును గెలిపిద్దాం

**-తల్లికి వందనంతో బిడ్డకు ఏడాది 15 వేలు**
**-ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కూటమి అభ్యర్థి**
**-అడుగడుగునా జననీరాజనం**



**జలదంకి( మేజర్ న్యూస్ )** రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే నారా చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రిగా గెపిద్దాం అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కొత్తపాలెం, సోమవార పాడు, కిష్టా పాడు, బోయిలపాడు, వేములపాడు పంచాయతీ ల్లో టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి బలపరిచిన ఉమ్మడి కుటామి అభ్యర్థి కాకర్ల సురేష్, బిజెపి జనసేన పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలతో కలసి గ్రామంల్లో ఘనంగా జనసందోహం నడుమ ఆ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి తిరిగి టిడిపి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు.నెల్లూరు పార్లమెంటరీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిని నన్ను సైకిల్ గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి

మిగతా 5లో

# నెల్లూరు నియోజకవర్గం

## రెండో విడత ఈవీఎంల ర్యాండమైజేషన్



**నెల్లూరు, (మేజర్ న్యూస్)** 2024 సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండో విడత ఈవీఎంల రాండమైజేషన్ ను కేంద్ర ఎన్నికల పరిశీలకులు నితిన్ సింగ్ బదారియా పర్యవేక్షణలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ నిర్వహించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్ధుల సమక్షంలో రెండో విడత ఈవీఎంల రాండమైజేషన్ చేపట్టారు. నెల్లూరు పార్లమెంటు పరిధిలోని ఉదయగిరి, కోవూరు, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, కందుకూరు, కావలి, ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను ఆన్లైన్ ప్రక్రియలో ర్యాండమైజేషన్ చేసి కేటాయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ లవన్న, ఈవీఎంల నోడల్ అధికారి పద్మాదేవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ అధికారులు సుబ్రహ్మణ్యం, మధుసూదన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## దేవుడికి బ్రహ్మోత్సవాలు జరిగినట్లు నెల్లూరు సిటీ నారాయణ క్యాంపెయిన్ జరుగుతుంది.




**(నెల్లూరు మేజర్ న్యూస్)** జనసేన నాయకులు గునుకుల కిషోర్ ఈ రోజు నెల్లూరు సిటీ సుబేదారు పేట నందు గల వారి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమాయక కాపులను రెచ్చగొట్టి రిజర్వేషన్ల పేరు తో ఆత్మహత్యలకు ప్రేరేపించడమే కాక ప్రభుత్వాస్తులపై తెగబడి ఎన్నో తప్పులు చేయించి కేసులు పెట్టించిన ఉద్యమ నాయకులు ఏ పార్టీకైతే మద్దతుగా నిలిచారో ఆ పార్టీ తెగేసి వారి గడ్డపైనే రిజర్వేషన్లు కుదరదని చెప్పినప్పుడే వారి అంత్యక్రియలు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గునుకుల కిషోర్,మన్నేపల్లి బక్తవత్సలం, శ్రీను, షాజహాన్,శరవణ,బాలు, వర్షన్, మల్లీ,మధు,వాసు, ప్రశాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు

## జూన్ 4న ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుంది : సోమిరెడ్డి..



**పొదలకూరు మేజర్ న్యూస్..**త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి,జూన్ 4 న ప్రజా ప్రభుత్వం ఏర్పడనుందని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జోస్యం చెప్పారు. మండలంలోని ఇనుకుర్తి, ముదిగేడు గ్రామాలలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.తొలుతుగా పొదలకూరు సంగంరోడ్డు ప్రాంతంలో సుమారు 10 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లిలో కాకాణి చేసిన పాపాలు శాపాలుగా వెంటాడుతున్నాయని అన్నారు. .ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు, బక్కయ్యనాయుడు, మాలపాటి భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి, అక్కెం సుధాకర్ రెడ్డి,నారాయణ రెడ్డి, వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, బోగోలు భాస్కర్ రెడ్డి,అక్కెం గోపాల్ రెడ్డి,మైనారిటీ నాయకులు జమీర్ భాషా,ఖాదర్ భాషా, కారి గోపాల్,సుబ్బరాయుడు,కైతేపల్లి సుబ్బయ్య, కోసూరు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రభుత్వం మాది - ఆదాలతో పాటు నన్ను ఆశీర్వదించండి

### వైఎస్సార్సీపీ నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి





**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు ఎంపిగా తనను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి, నా ఆత్మీయ సోదరులు ఆదాల ప్రభాకర్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని, పచ్చి అవకాశవాదులైన టీడీపీ అభ్యర్థులను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బుద్ధిచెప్పాలని వైఎస్సార్సీపీ నెల్లూరుఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 24 డివిజన్ లో ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, మేయర్ స్రవంతి తదితరులు ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోను నిర్వహించారు..ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ..వచ్చే ఐదేళ్ల కాలంలో నెల్లూరుకి ఏం చేయబోతున్నామో.. హామీలతో కూడిన మేనిఫెస్టో విడుదల చేయడం జరిగిందని చెప్పారు..నెల్లూరు త్వరితగతిన అభివృద్ధి చెందాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి రౌడీయిజం చేసి భూ కబ్జాలకు పాల్పడ్డాడని మండిపడ్డారు. కబ్జాలకు పాల్పడిన భూములను ప్రభుత్వానికి తిరిగి అప్పగించేలా చేస్తామన్నారు. నెల్లూరు ప్రజలకు రౌడీయిజం అనేది నచ్చదు.... స్థానిక ఎమ్మెల్యే ఇక్కడ ఒక చోటా రౌడీగా తయారయ్యాడని చెప్పారు.. పదేళ్ల కాలంలో అతడు సంపాదించినది లక్షల కోట్లకు మించిందని పేర్కొన్నారు.. శ్రీధర్ రెడ్డికి ప్రజలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. త్వరలోనే జైలుకు పోతాడని చెప్పారు.. అతను చాలామందిని బెదిరిస్తున్నాడని తెలిసింది.. చిన్న చిన్న వాళ్ళని బెదిరించడం కాదు నన్ను బెదిరించాలని ఆయన సవాలు చేశారు..టీడీపీ నేతలు నాపై తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు..విశాఖలో నేను భూములు ఆక్రమించారని అవాస్తవాలు మాట్లాడుతున్నారని చెప్పారు. నేను వెంకటేశ్వర స్వామి భక్తుడిని,అ దేవుని మీద ప్రమాణం చేసి చెబుతున్నా.నేను ఒక్క సెంటు భూమి కూడా ఆక్రమించలేదన్నారు. నాకు విశాఖపట్నంలో ఒక్క అపార్ట్మెంట్ మాత్రమే ఉందన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పార్టీకి ద్రోహంచేసి టీడీపీలో చేరారని అన్నారు. కోటంరెడ్డి ప్రజాసేవ మరిచి దందాలకు అలవాటు పడ్డాడని చెప్పారు. ప్రభుత్వ అధికారిణిపై దౌర్జన్యానికి పాల్పడితే అప్పట్లో సీఎం చట్టపరమైన చర్యలకు ఆదేశించారని గుర్తు చేశారు.కోటంరెడ్డి లాంటివారికి ఓటేస్తే ప్రశాంతత ఉండదని చెప్పారు..నెల్లూరు రూరల్ పరిధిలోని 24వ డివిజన్ లో 5 ఏళ్లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు రూ. 69.2 కోట్లు ప్రభుత్వ వ్యయం చెసిందన్నారు. డివిజన్లో 4 వార్డు సచివాలయాల ఏర్పాటు పూర్తిచేశామన్నారు. డివిజన్లో రూ.5 కోట్ల వ్యయంతో వివిధ రోడ్ల నిర్మాణాలు ప్రభుత్వం చేసిందన్నారు. హౌసింగ్ బోర్డు ప్రాంతంలో పెండింగులో ఉన్న రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని,విద్యుత్తు లోడు సమస్య పరిష్కారానికి గాను హౌసింగ్ బోర్డులో ఉన్న ప్రస్తుత విద్యుత్ ట్రాన్సఫార్మర్ల కెపాసిటీ పెంచి ఆధునీకరించడమే గాక, అక్కడ కొత్త ట్రాన్సఫార్మర్లను కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పాదురుపల్లి బ్రిడ్జి నుంచి హౌసింగ్ బోర్డు సెంటరుకు డబల్ రోడ్డు నిర్మాణం చేపడతామని తెలిపారు. ఇందిరమ్మ కాలనీల మురుగునీటి కాల్వల (డ్రెయిన్లు) సమస్య తక్షణ పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామన్నారు హౌసింగ్ బోర్డు%-%గొలగమూడి రోడ్డులో వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తామని,ఈ డివిజన్లో ఒక హైస్కూలు నిర్మాణానికి 2 ఎకరాల భూమి అందుబాటులో ఉంది. పాఠశాల నిర్మాణం త్వరలో చేపడతామని తెలిపారు. కల్లూరుపల్లి గ్రామంలో షెడ్యూల్డ్ కులాలవారికి ఒక కమ్యూనిటీ హాలు నిర్మిస్తామని హామీలు ఇచ్చారు...కరోనా విపత్తు సమయంలో కూడా సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు జగన్మోహన్ రెడ్డి అమలు చేశారని పార్టీ స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి అన్నారు.. విద్యా వైద్యం మౌలిక సదుపాయాలు కల్పనకు ఈ ప్రభుత్వం అధిక వ్యయం చేస్తుందని తెలిపారు. అమలు అయ్యే హామీలనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో విడుదల చెసిందన్నారు...నేను ఇంచార్జిగా వచ్చిన తరువాత పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చెపట్టానని పెండింగ్ లో ఉన్న పనులను కూడా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల తర్వాత పూర్తి చేస్తామని చెప్పారు.. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాయని దాన్ని దృష్టిలో పెట్టుకుని వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు..

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## యూనిఫామ్ సివిల్ కోడ్ పై చంద్రబాబు నాయుడు వైఖరి స్పష్టత ఇవ్వాలి

### -నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయ సాయిరెడ్డి



**నెల్లూరు (మేజర్ న్యూస్)**యూనిఫాం సివిల్ కోడ్ పై అన వైఖరి స్పష్టత ఇవ్వాలని.. చంద్రబాబు నాయుడును ఎన్నిసార్లు మీడియా సమావేశంలో అడిగినా.. ఇప్పటివరకు దానిపై స్పష్టత ఇవ్వలేదని.. దీనిబట్టి యూనిఫామ్ సివిల్ కోడ్ ను చంద్రబాబు నాయుడు సహకరిస్తున్నారని ముస్లిం మైనార్టీ ప్రజలందరికీ అర్థమవుతుందని అన్నారు. చంద్రబాబు నాయుడుకు సరైన గుణపాఠం చెప్పడానికి ముస్లిం మైనార్టీ ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని రామ్మూర్తి నగర్ విజయ సాయిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో మీరవలి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ,కాంగ్రెస్ పార్టీ నుంచి సుమారు 200 కుటుంబాలు విజయ సాయి రెడ్డి సమీక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారందరికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి.. పార్టీలోకి విజయ సాయి రెడ్డి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ సాయి రెడ్డి మాట్లాడుతూ జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు సరైన గుణపాఠం చెప్పడానికి ముస్లిం మైనార్టీ ప్రజలందరూ ఏకమవుతున్నారని.. ఈ చేరికల ప్రభంజనం చూస్తుంటే.. నెల్లూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని స్పష్టమవుతుందన్నారు. సామాన్య మధ్య తరగతి వ్యక్తి అయిన ఖలీల్ అహ్మద్ కు నెల్లూరు నగర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.ఖలీల్ కు మద్దతుగా.. ముస్లిం మైనార్టీ సోదరులందరూ ఏకమై.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు.నెల్లూరు జిల్లా ప్రజలందరూ ఆశీర్వదించి.. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి.. తనను అలాగే నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే.. నెల్లూరు జిల్లాను అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు.

## పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తా- విజయసాయిరెడ్డి



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు నగరంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని వైఎస్సార్సీపీ నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 21వ డివిజన్ మాగుంట లేఅవుట్ లో పార్టీ కార్యకర్తలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, మేయర్ స్రవంతి, స్థానిక కార్పొరేటర్ శ్రీమతి మొయ్యిళ్ల గౌరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉండటం సరైనది కాదని,ఓటు వేస్తేనే ప్రశ్నించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజా సేవలోనే ఆత్మ సంతృప్తి ఉంటుందని, చనిపోయేంతవరకు ప్రజా సేవలోనే ఉంటానని చెప్పారు.నా చదువు పూర్తయిన తర్వాత నన్న ఆడిటర్ చేసిన వైఎస్ రాజారెడ్డి రుణం తీర్చుకోలేనిదన్నారు. అప్పటి నుండే వైఎస్ కుటుంబానికి నమ్మకస్తుడిగా ఉన్నానని తెలిపారు.నేను పుట్టి పెరిగిన ప్రాంతంలో ఇలాంటి అవకాశం రావడం నా అదృష్టంగా భవిస్తున్నానని తెలిపారు.. అంకితభావంతో నెల్లూరి అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన చెప్పారు..

# కోవూరు నియోజకవర్గం

## బుచ్చిలో మే డే వేడుకలు



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :-**బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ పరిధిలోసిఐటియు ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో మే డే జెండాలను ఆవిష్కరించారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేని అన్ని కార్మిక సంఘాలు ఘనంగా నిర్వహించాయి. సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకమరాజు ఆవిష్కరించారు. పెనుబల్లి దామరమడుగు, పార్కు సెంటర్, బస్టాండ్ సెంటర్ ప్రాంతాల్లో సిఐటియు జెండాలను మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఆవాజ్ నాయకులు షేక్ జానీ భాష,అంగన్వాడి, ఆటో, హామాలియా వర్కర్స్ పాల్గొన్నారు.

## రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** వైసిపి అసమర్ధ పాలనలో సర్వం కోల్పోయిన ఆంధ్ర రాష్ట్రం తిరిగి గాడిన పడాలంటే ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం చారిత్రాత్మక అవసరమని ,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లకు రూ.10 వేలు అందించినట్లు వేమిరెడ్డి నీలిమ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆమె పెనుబల్లి గ్రామంలో ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు నియోజకవర్గ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గెలుపు కోరుతూ స్థానిక నాయకుడు ఉప్పల మహేంద్ర తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని యువత ఉద్యోగాలు లేక అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ,వినయ్ నారాయణ, తాతా సురేంద్ర, గోపి, నరేష్,కిరణ్,శివారెడ్డి, సుబ్బయ్య,గుమ్మ సుధాకర్, గుమ్మ మధు, మహీధర్ రెడ్డి, హరికృష్ణ, పెంచలయ్య , కాజా మొహిద్దీన్ సలీం, నాయుడు,రవీంద్ర, రాజేష్, అల్లాభక్షు తదితరులు పాల్గొన్నారు.

## నాయకులు పదేపదే వెళ్లిపోతున్నారు అంటే అర్థం, నువ్వు వాళ్లకి ఏమీ చేయలేదు.



**(సూర్య మేజర్ న్యూస్) ఇందుకూరుపేట మండలం**

ఇందుకూరుపేట మండలం కొత్తూరు, చింతోపు గ్రామలలో కోవూరు నియోజకవర్గ ఎన్డీఏ కోటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పదేపదే నాయకులు వెళ్లిపోతున్నారని ప్రతి దగ్గర మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. నాయకులు వెళ్లిపోతున్నారంటే అర్థం, వారు కోరిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమీ చేయలేదని, కనీసం గ్రహించట్లేదని అన్నారు. అలాగే ఇందుకూరుపేట మండలంలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయకపోవడం మీ పట్ల ప్రజలకు ఉన్న వ్యతిరేకత అద్దం పట్టినట్టు కనబడుతుందని తెలిపారు. ఇందుకూరుపేట మండలంలో అనేక సమస్యలు ఉన్నాయని ప్రతి ఒక్కటి గుర్తు పెట్టుకొని మరి పరిష్కరించే దిశగా పనిచేస్తానని, ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ఇందుకూరుపేట మండలంలో అత్యధిక మెజారిటీ తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి,స్థానిక మండల నాయకులు కైలాసం ఆది శేషారెడ్డి, బిజెపి నాయకులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి, రాజేంద్ర రెడ్డి, కేతిరెడ్డి అవినాష్ రెడ్డి, చేవూరు కళ్యాణ్ రెడ్డి, మరియు స్థానిక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** తెలుగుదేశం ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని జొన్నవాడ కామాక్షితాయి ఆలయ మాజీ చైర్మన్ పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు పేర్కొన్నారు. మండలంలోని నాగమాంబాపురం పంచాయతీ పరిధిలోని విలియమ్స్ పేట గ్రామంలో బుధవారం గడపగడపకు తిరిగి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి గడపకు వెళ్లి మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించడం జరిగింది. అందులో భాగంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నెలకు 3000 రూపాయలు నిరుద్యోగి కింద అందజేస్తామన్నారు. చదువుకునే పిల్లలకు ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు సహాయం చంద్రబాబు నాయుడు అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ప్రతి సంవత్సరం 20 వేల రూపాయలు, ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అలాగే పెన్షన్ ఏప్రిల్ నెల నుంచి 3000 కలిపి 7000 ఇవ్వడం జరుగుతుందన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం మొట్టమొదటిసారి అన్నారు. ఆ దంపతులను ఇద్దరు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు. రైతులు ఆలోచించాలని రైతులకు ఇచ్చిన పాసుబుక్కుల పైన జగన్మోహన్ రెడ్డి ఫోటో వేసుకొని, ఎంతో కాలం నుంచి మా దగ్గర ఉన్న పొలాలను ఎక్కడైనా తాకట్టు పెట్టుకొని హక్కు జగన్మోహన్ రెడ్డి కల్పించుకొని ఉన్నారని ఇది చాలా దురుద్దేశం అన్నారు. ప్రతి ఒక్క రైతు ఆలోచించి మన పొలాలను జగన్మోహన్ రెడ్డి ఫోటో వేసుకొని ఆ పొలాలను ఎక్కడో తాకట్టు పెట్టి ఆ డబ్బుతో సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. బటన్ నొక్కితే వచ్చే డబ్బులతో నిత్యవసర సరుకులకు, అలాగే బ్రాందీ షాపులకు సరిపోతుందన్నారు. మే 13వ తేదీ జరిగే ఎన్నికలలో రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కత్తి మహేష్, రాఘవరెడ్డి, గుత్తా శ్రీనివాసులు, తిరువాయిపాటి నందకుమార్, గిరి, ఉప సర్పంచ్ నారయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న ఏమి అభివృద్ధి చేశారు -కాంగ్రెస్ అభ్యర్థినారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి



**ఇందుకూరు పేట (మేజర్ న్యూస్ )**కోవూరు నియోజకవర్గం శాసన సభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆరు సార్లు గెలిచానని చెప్పడం కాదు, ఏమి అభివృద్ధి చేసారో ప్రజలకు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం అభ్యర్థి నారపురెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన ఇందుకూరు పేట గ్రామం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ జూడో భారత్ యాత్రలో భాగంగా దేశమంతా తిరిగి అన్ని మతాల వారిని ,అన్ని ప్రాంతాల వారిని ,కలసి భారతదేశంలో నివసిస్తున్న అందరూ భారతీయులై మెలగాలనే సందేశాన్ని ప్రజలకు తెలిసేలా చేశారని తెలిపారు. ప్రస్తుతం దేశంలోనే నరేంద్ర మోడీ పరిపాలన కేవలం కొన్ని మతాల వారికి తొత్తుగా వ్యవహరిస్తూ దేశంలో కులమతాలను రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తుందన్నారు . మోడీ పాలనలో ధనవంతులు పారిశ్రామిక వేత్తలు అయ్యారని ,పేదవాడు అన్నానికి లేక అల్లాడుతున్నారని తెలిపారు. నీరవ్ మోది,లలిత్ మోడీ లాంటివారు పేద ప్రజల టాక్స్ ల ధనాన్ని లూటీ చేసి విదేశాలకు పోయారని తెలిపారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన నడుస్తుందని తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అసలైన వారసురాలు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డిని తెలిపారు. రాయలసీమ పౌరుషాన్ని మోదీ పాదాల కింద తాకట్టుపెట్టిన గొప్ప వ్యక్తి వైయస్ జగన్ అని తెలిపారు. ప్రధాని మోడీ మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని 2019 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వేసే ప్రతి ఓటు బిజెపికి వేసినట్లేనని తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని చూస్తే, ప్రస్తుతం ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి నరేంద్ర మోడీని ప్రధానిగా చేయాలని చూస్తున్నారని ,దీని రాష్ట్ర ప్రజలు గుర్తించాలని తెలిపారు. 2024 ఎన్నికల్లో ఆటు చంద్రబాబును ఇటు వైఎస్ జగన్ ను ఇరువురిని చిత్తుచిత్తుగా ఓడించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని వైయస్ షర్మిల రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని తెలిపారు. కోవూరు లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఎంపీ అభ్యర్థి అయిన రాజు కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# విపిఆర్ దంపతులను ఆశీర్వదించండి

**విడవలూరు మేజర్ న్యూస్.**విపిఆర్ దంపతులను ఈ ఎన్నికల్లో ఆశీర్వదించాలని విడవలూరు మండలం చెందిన టిడిపి నాయకులు బుధవారం వంటింటి ప్రచార నిర్వహించారు.కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం వరిని దండిగుంట లో రెండవ రోజు గమలపాలెంలో టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీగా ఇస్తారని మహిళలకు ఫ్రీ బస్సు అని అదేవిధంగా నిరుద్యోగులకు నెలకు 3000 లెక్కన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలంటే బాబు రావాలి అదేవిధంగా మనకు మేలు జరగాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి గారిని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని మరలా ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గారిని గెలిపించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కుడుముల మల్లికార్జున. షేక్ ముజామిల్. కుడుములు వెంకటస్వామి.



మద్దులూరు సునీల్. పే దకాలు ఏసోబు. బద్దిపూడి రాజా. ఉప్పాల సోమయ్య టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గండవరంలో వైసీపీకి షాక్

## - ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన సర్పంచి

**కొడవలూరు (మేజర్ న్యూస్ )**కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలంలో వైసీపీకి షాకుల మీదు షాకులు తగులుతున్నాయి. గండవరం గ్రామం, గౌతమ్ నగర్‌కు చెందిన సర్పంచి నాగిరెడ్డి సునీల్ కుమార్, తన అనుచరులు వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీడీపీ నేత వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరులోని వి.పి.ఆర్ ఇంటికి చేరుకున్న వారికి కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంతిరెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో జనార్ధన్, నాగిరెడ్డి శీనయ్య, కోవూరు కృష్ణ, ఆంటోని, ప్రసన్న, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కష్టపడి పనిచేస్తామని స్పష్టం చేశారు. కోవూరు ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ని, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలిపించుకొంటామని పేర్కొన్నారు.



# ఏ1, ఏ,2 లు జైలుకు వెళ్లడం ఖాయం -ఆనం రామనారాయణ రెడ్డి



**సంగం(మేజర్ న్యూస్):** ఏ1, ఏ,2లు జైలు కు వెళ్లడం ఖాయం అని, దీన్ని ఎవ్వరూ ఆపలేరని ఆత్మకూరు శాసన సభ అభ్యర్థి ఆనం. రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సంగం మండలం లోని జెండాదిబ్బ, అన్నారెడ్డి పాలెం, మక్తాపురం గ్రామాలలో మాజీ మంత్రి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆనం రామనారాయణ రెడ్డికి టిడిపి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో ఆనం రామనారాయణ రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. జై టీడీపీ జై ఆనం అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఎమ్మెల్యే గా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నీ ఎంపీ గా అత్యధిక మెజారిటీ తో గెలిపించి ఆదరించాలని కోరారు.ఈ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు విడుదల చేసిన ఆరు సూత్రాల ప్రణాళిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఇంత పెద్ద సంక్షేమాన్ని ప్రజలకు ఇవ్వాలనుకునే టిడిపి పార్టీనీ ఆదరించి చంద్రబాబు నాయుడునీ ముఖ్యమంత్రి చేసుకోవాలని అన్నారు.రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిరాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వైస్సార్సీపీ నీ సాగనంపాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, టీడీపి నాయకులు గిరి నాయుడు, ఎన్ డి సి సి బి మాజీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయులు రెడ్డి , మెట్టుకూరు వాసుదేవ రెడ్డి,శ్రీనివాసుల యాదవ్ ,టీడీపీ నాయకులు నారాయణ నాయుడు, వేణు బాల, కుద్దూస్,జబ్బార్,విజయ కృష్ణా రెడ్డి,బండారు హరి రెడ్డి, మోహన్ రెడ్డి,సునీల్, మాజీ జెడ్పీటీసీ శేఖరయ్య, కర్నాటి రవీంద్రా రెడ్డి, బాణా శ్రీనివాసులురెడ్డి, మంజూలా నాయుడు తదితరులు పాల్గొన్నారు .

## -పలుచోట్ల పతాకావిష్కరణలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రపంచకార్మికదినోత్సవ స్ఫూర్తితో కార్మిక,కర్షక, ఉద్యోగ,ఉపాధ్యాయుల శ్రమదోపిడీని నిలువరించేందుకు అందరూ ముక్తకంఠంతో నినదించి గళమెత్తి గర్జించాలని, ఉద్యమాలు సాగించాలని సిపిఎం, సిఐటియు,అనుబంధ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆత్మకూరులో బుధవారం మేడే సందర్భంగా సిపిఎం, సిఐటియుల ఆధ్వర్యంలో ఆసంఘాల అనుబంధ కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ, ఇతర మరో ప్రజాసంఘాలకు చెందిన వారంతా సిపిఎం కార్యాలయం, పాతమున్సిపల్ కార్యాలయం, బాలికోన్నతపాఠశాల సెంటర్, చావడి సెంటర్, మున్సిపల్‌బస్టాండు సెంటర్, ఎల్‌ఆర్‌పల్లిసెంటర్‌లలో పార్టీ, సిఐటియుల జెండాలను ఎగురవేశారు.ఎల్‌ఆర్‌పల్లిలో పార్టీ పతాకాన్ని సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి.శివప్రసాద్,మండల ప్రధానకార్యదర్శి కొండమూరు హజరత్తయ్య, సిపిఎం నాయకులు షేక్ సంధాని, వాగాల శ్రీహరి, ఎం.నాగేంద్ర, ఆళ్ళ హజరత్తయ్య, డివైఎఫ్‌ఐ నాయకులు నందా శ్రీనివాసులు, వాగాల పెంచలయ్య, ఆశా వర్కర్స్‌యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు రమణమ్మ, పద్మజ, యుటిఎఫ్ నాయకులు శివకుమార్, ఎం.గంగాధర్, హెచ్.హరికృష్ణ, ప్రజానాట్యమండలి, ఎల్‌ఐసి, అంగన్‌వాడీవర్కర్స్ అండ్‌హెల్పర్స్‌యూనియన్, ట్రాన్స్‌కో, యుటిఎఫ్,ఆర్టీసీ,ఆశా,వైద్య,ఆటో, ఆవాజ్, డివైఎఫ్‌ఐ, ఎస్‌ఎఫ్‌ఐ, తదితర సంఘాల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలదాహార్తి తీర్చేందుకు "కంచి"కంకణం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్**ఆత్మకూరు పట్టణంలో అనేక సామాజికసేవా కార్యక్రమాలను తన స్వంత నిధులతో నిర్వహిస్తున్న శ్రీసాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్, స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి ప్రజల దాహార్తిని తీర్చేందుకు బుధవారం శ్రీకారం చుట్టారు. స్థానిక మున్సిపల్ బస్టాండులో తాగునీరు లేక ప్రయాణీకులు అలమటిస్తుండే పరిస్థితిని గమనించి పరమేశ్వరరెడ్డి అక్కడ ఒక గదిలో శీతలతాగునీరు, మజ్జిగ అందరికీ అందించే కేంద్రాన్ని ఏర్పాటు చేసి స్థానిక మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లా, ఆర్టీసీ డిఎం కరిమున్నీసాబేగమ్‌ల చేతులమీదుగా ప్రారంభించారు. నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాలెం కూడలివద్ద నిత్యం జనాలతాకిడి అధికంగా ఉండడంతో అక్కడ కూడా తాగునీటి కేంద్రాన్ని పరమేశ్వరరెడ్డి ఏర్పాటుచేశారు.ది. నెల్లూరుపాళెంలో కూడా ప్రయాణీకులు తాగునీటికి అవస్థలు పడుతుండగా గమనించిన కంచి అక్కడ కూడా తాగునీటి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆయన ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమాలు అత్యంత ప్రాధాన్యత కలిగినవి. ఆయన సేవానిరతిని సర్వత్రా కొనియాడుతున్నారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రంగమయూర్‌రెడ్డిని స్వాగతిస్తున్న టిడిపి నాయకులు.)

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన తెలుగుదేశం నాయకుడు ఆనం రంగమయూర్‌రెడ్డికి స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. బుధవారం ఆయన స్థానిక జ్యోతినగర్‌లో తెలుగుదేశం ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంరి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థులను భారీమెజారిటీతో గెలిపించాలి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం అభ్యర్థులను ప్రజలంతా ఆదరించి ఆశీర్వదించి ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి, పట్టణ తెలుగుదేశం ప్రధానకార్యదర్శి పల్లవోలు జయాకర్‌లు కోరారు. వారు బుధవారం 20వవార్డు పరిధిలో ఎన్నికల ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రజలకు కరపత్రాలు అందజేశారు. నెల్లూరు పార్టీమెంట్ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిలను అందరూ ఆదరించి ఓట్లేసి గెలిపిస్తే ఆత్మకూరు అనూహ్యంగా అభివృద్ధి చెందుతుందన్నారు.

## ఆర్టీసీడిపోలో మేడే కార్యక్రమం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ఆర్టీసీ డిపో ఆవరణలో మండల న్యాయ సేవాఅధికారసంఘం ఆధ్వర్యంలో బుధవారం మేడే సదస్సును నిర్వహించారు . స్థానిక సీనియర్ సివిల్‌జడ్జి, మండల న్యాయసేవా అధికారసంఘం చైర్మెన్ బి.రాజేష్ అధ్యక్షత వహించి ప్రసంగించారు. కార్మికులకు సంబంధించిన వివి ద చట్టాలను గ్నురించి న్యాయమూర్తి వివరించి వారికి అవగాహన కల్పించార ు. మేడే ప్రాధాన్యతను గ్నురించి కూడా ఆయన వివరించారు.

# జగనన్న పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు

ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ పేదల కొరకు మరల ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతి ఓటరు కృషి చేయాలని కోరారు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్న యువ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుని అదే క్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా చేసుకుందామని ప్రచారంలో విజయ భాస్కర్ రెడ్డి ఓటర్లను కోరారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా నాగులవెలటూరులో ప్రజల నుండి విశేష స్పందన కనపడింది. పెత్తందారులు ఒక వైపు ఉన్న గ్రామంలోని ఎస్సీ బీసీ లందరూ విక్రమ్ అన్నకు తోడుగా జగనన్నకు జై కొడుతున్నారు. మేము సైతం విక్రమ్ అన్న గెలుపులో భాగస్వామ్యం అవుతామని తద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకుంటామని నాగులవెల్లటూరు గ్రామస్తులు మే 13 కు మేం సిద్ధమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు పీర్ల పార్థసారథి, వైస్ ఎంపీపీ వేలూరు తిరుపతి నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, దౌపాటి రవీందర్ నాయుడు, నోటి సుందర రామిరెడ్డి, పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తేళ్ల శేఖర్ రెడ్డి, అల్లంపాటి చిరంజీవి రెడ్డి, బుర్రా మస్తాన్ రెడ్డి పూనూరు రామ మనోహర్ రెడ్డి, బోయిళ్ళ మాలకొండా రెడ్డి, మాలపాటి పెంచల రెడ్డి, కర్న వెంకటేశ్వర్లు రెడ్డి, పలసాని ఈశ్వర్ రెడ్డి, ఉల్లిపాయల మురళి కృష్ణ యాదవ్, ఉడతా రత్తయ్య, బోరిగర్ల రామచంద్రయ్య, జయరామయ్య, కొడతా కిషోర్, శ్రీకాంత్, శివ మరియు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## "ఆనం"కు ఓటేస్తేనే అభివృద్ధి సాధ్యంరాఆనం రంగమయూర్‌రెడ్డి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**ఆత్మకూరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి మాజీ మంత్రి, నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికే సాధ్యమని ఆనంకుటుంబానికిచెందిన నెల్లూరు మాజీ కార్పోరేటర్ ఆనం రంగమయూర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం వందలాదిమంది తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పట్టణంలోని జ్యోతినగర్‌లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, తెలుగుదేశం నాయకుడు చల్లా రవికుమార్‌రెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మున్సిపల్ కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులునాయుడు, టిడిపి నాయకులు చెరుకూరు ప్రసాద్‌నాయుడు, మాదాల మస్తాన్‌నాయుడు, చెరుకూరు వెంకటేశ్వర్లునాయుడు, సాగర్,పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపినేతల ముమ్మర ఎన్నికల ప్రచారం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలుప్రాంతాల్లో బుధవారం వైసిపి నాయకులు ముమ్మరంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి , మాజీ ఏఎంసి చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, వైసిపి యువనాయకుడు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి తదితరులు వార్డుపరిధిలోని గ్రామాల్లో ఇంటింటికెళ్ళి వైసిపి కరపత్రాలను అందజేశారు. . ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్, దగ్గుమాటి శివకోటారెడ్డి, షేక్ మహబూబ్‌బాషా, వైసిపి నాయకులు యానాదిరెడ్డి, భాస్కరరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సురేష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, బ్రహ్మనాయుడు, కొండా వెంకటేశ్వర్లు, వెంగళరెడ్డి, కిషోర్‌రెడ్డి, జమీర్, వెంకటేశ్వర్లు, పూసల వెంకటరమణయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు బరిలో సీనియర్ కాంగ్రెస్‌నేత చేవూరు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు అసెంబ్లీనియోజకవర్గవర్గ పరిధిలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రెండవ దపా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ఇటీవల చేవూరు శ్రీధర్‌రెడ్డిని ఆత్మకూరు కాంగ్రెస్ అభ్యర్థిగా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్‌షర్మిలారెడ్డి ప్రకటించడం, ఈమేరకు శ్రీధర్‌రెడ్డి జాతీయకాంగ్రెస్ నాయకులు, నెల్లూరు జిల్లా పూర్వపు కలెక్టర్, నెల్లూరు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కొప్పోలు రాజు, ఇతర పలువురు జిల్లా నాయకులతో కలిసి చేవూరు శ్రీధర్‌రెడ్డి ఈనెల25వతేదీ తన నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారినికి అందజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ అయిన చేవూరు శ్రీధర్‌రెడ్డి 2019లో కూడా ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేశారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## మహందాపురం పంచాయతీలో వైసీపీకి భారీ షాక్..,!

**గొల్లపల్లి ఎస్టి కాలనీ కి చెందిన 15 కుటుంబాలు టిడిపిలో చేరిక..! ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం..!**



**వింజమూరు మేజర్ న్యూస్** వరికుంటపాడు మండలం మహందాపురం పంచాయతీ గొల్లపల్లి ఎస్టి కాలనీకి చెందిన 15 కుటుంబాలు మండల నాయకత్వంలో ఆవుల మధుసూదన్ రావు మండలం మాజీ కన్వీనర్ చంద్ర వెంకయ్య ఆధ్వర్యంలో వైసీపీ వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.వింజమూరు కాకర్ల క్యాంపు కార్యాలయం నందు బుధవారం ఉదయం ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. వారందరికీ కాకర్ల సురేష్ తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగాఆహ్వానించారు.వైసిపిని టిడిపిలో చేరిన వారుబలసాని రమేష్ బత్తుల కొండయ్య ఆవుల కొండయ్య ఆవులు మాధవరావు కోనేటి మాల్యాద్రి బత్తుల మాల్యాద్రి జగన్నాథం నరేష్ బలసాని మల్లేష్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీని గెలిపించుకుంటేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. కనుక ప్రతి ఒక్కరు మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశాన్ని ఆదరించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కాకి ప్రసాదు జిల్లా అధ్యక్షులు ఓబులాపురం దేవా ప్రసన్నకుమార్ ఏఎంసీ మాజీ డైరెక్టర్ లోకసాని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**వింజమూరు మేజర్ న్యూస్**వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విశ్రాంత డిఎం అండ్ హెచ్ ఓ కె మాశిలామణి తెలిపారు బుధవారం మే డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్థానిక మాశిలమని వైద్యశాల నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రోగులకు పలు సూచనలు ఇచ్చారు వడదెబ్బ తగలకుండా తగిన విధంగా జాగ్రత్త పడాలని తెలిపారు ఉపాధి హామీ కూలీలు గాని వ్యవసాయ కూలీలు గాని ఇతర కార్మిక సోదరులు తమ పనుల విషయంలో ఎండ వేడి నుండి కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు వహిస్తూ పనులు చేసుకోవాలన్నారు ఎక్కువగా నీటిని త్రాగుతూ ఉండాలని అదేవిధంగా మజ్జిగ కొబ్బరి నీరు తీసుకోవాలన్నారు వడదెబ్బ సూచనలు గమనించినట్లయితే వెంటనే వైద్యుని సలహా పొందాలని తెలిపారు అనంతరం చిన్నారులకు డీహైడ్రేషన్ ద్రావణం పండ్లు అందజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్ ప్రీతిక వైద్యశాల సిబ్బంది తదితరులు ఉన్నారు

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బాబును గెలిపిద్దాం

కాకర్ల సురేష్ మాట్లాడుతూ తల్లికి 15వేలు తల్లి ఖాతాలోకి వేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల దాటినా ఆడబిడ్డలకు నెలకు 1500 రూపాయలుఅందిస్తామని తెలిపారు.అలాగే ప్రతి కుటుంబానికి సంవత్సరంలో మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే రైతుల సంక్షేమం కోసం పాటుపడే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుబంధు ద్వారా 20000 అందిస్తామని తెలిపారు. ప్రతి కుటుంబంలో చదువుకునే చిన్నారుల తల్లుల బ్యాంకు అకౌంట్లో సంవత్సరానికి 15000 అందిస్తామన్నారు. ఆ కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15000 చొప్పున అందిస్తామన్నారు.వైసిపి అరాచక పాలనకు స్వస్తిఫలకాలు అన్నారు.టిడిపికి ఓటు వేసిచంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి ని చేసుకుందామని పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రచారానికి తరలివచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎండను లెక్క చేయకుండా వచ్చిన ప్రజలను చూస్తేగెలుపు తథ్యం అనిపిస్తుందన్నారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి అధికారంలోకి వచ్చిన వెంటనేకృషి చేస్తామని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రాజధానిని అమరావతిని అన్ని విధాలుగా పూర్తిచేసి నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన అందించడంతోపాటు రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకొని వచ్చి రాష్ట్ర తలసరి ఆదాయాన్ని పెంచడంతోపాటు కుటుంబ ఆర్థిక పురోగతికి కృషి చేస్తామన్నారు.దేశ రాష్ట్రంలో భవిష్యత్ బాగుండాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పులుగుంట మధు మోహన్ రెడ్డి, చేవూరు జనార్దన్ రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి పార్లమెంటు ఉపాధ్యక్షులు వంటేరు జయచంద్రారెడ్డి, పచ్చా మనీషా చౌదరి, పచ్చా పెంచలనాయుడు, వేల్పుల వేణుగోపాల్, మందపల్లి మాల్యాద్రి, కంచర్ల వినోద్ నాయుడు, మునగాల తిరుమలరెడ్డి, తల్లపనేని మధుసూదన్ రావు, రంగారావు, యువ మోర్చా అధ్యక్షులు మేకపాటి మాలాద్రి, మండల అధ్యక్షులు కంచర్ల శరత్ బాబు, ఎం కిషోర్ రెడ్డి, రాకేష్, మారెళ్ళ బ్రహ్మారెడ్డి, కో కన్వీనర్ చల్లా హనుమారెడ్డి, వడ్డే శ్రీనాథ్ రెడ్డి, పి మధు, రాజేష్ జనసైనికులు

తెల్లపోలు రమేష్, గుండు బత్తిన రామ్మూర్తి, గుణపాటి వెంకటేశ్వర రెడ్డి, గుణపాటి వెంకటరమణారెడ్డి, గుణపాటి వెంకటరమణారెడ్డి, గుణపాటి బాబుల్ రెడ్డి, గుణపాటి శ్రీనివాసులు రెడ్డి, మందాటి మాల్యాద్రి, జ్యోతి శ్రీనివాసులు, గుణపాటి సాయి, గుణపాటి పరంధామిరెడ్డి, కోట సుబ్బారెడ్డి, ఎన్టీఆర్ యూత్ ఎమ్మార్పీఎస్ అనుబంధ నాయకులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి తాపానికి మజ్జిగ మంచి నీటీ చలివేంద్రం..!



**చలివేంద్రాన్ని ప్రారంభించిన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్..! ప్రజాసేవ వైపు మొగ్గు చూపుతున్న యువత..!**

**జలదంకి, మేజర్ న్యూస్ :-**జలదంకి మండలం జలదంకి పంచాయతీ పరిధిలోని నాగిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన యువ నాయకులు పిచ్చ పాటి పవన్ కళ్యాణ్, జిర్ర మాల్యాద్రి సొంత నిధులతో తొమ్మిదో మైలు హైవే పక్కన ప్రయాణికుల సౌకర్యార్థం మజ్జిగ మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని బుధవారం ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ వేసవి తాపానికి చలివేంద్రాలు దాహార్తిని తీర్చుకునేందుకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు యువత ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. ప్రజాసేవ చేసేందుకు ఎవరు ముందుకు వచ్చిన వారికి పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అవసరమైన చోట్ల చలివేంద్రాలు ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పులుగుంట మధు మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,మధునాయుడు, మునగాలతిరుమలరెడ్డి,ఏగూరు రఘు, మధుసూదన్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తక్కెళ్లపాడులో హెూరెత్తిన ఎమ్మార్పీఎస్ ప్రచారం..జగన్ పై నిప్పులు చెరిగిన ఎమ్మార్పీఎస్



**వింజమూరు మేజర్ న్యూస్** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం వింజమూరు మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో ఎంఎస్పీ మండల ఇన్చార్జి గోచిపాతల ఆనంద్ రావు మాదిగ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కై హెూరెత్తిన ఎమ్మార్పీఎస్ నేతల ప్రచారం ఈ సందర్భంగా ఎంఎస్పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ కో ఆర్డినేటర్ పందిటి అంబేద్కర్ మాదిగ,పాల్గొని వారు మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ నేతలు శక్తి వంచన లేకుండా ఎస్సీ వర్గీకరణ సాధించే దిశగా ఎమ్మార్పీఎస్ ప్రతి మాదిగ పల్లెల్లో గడపగడపకు ప్రచారం చేస్తూ నియోజకవర్గంలోని మాదిగలను ఏక తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ ,ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపే మాదిగల గెలుపు గా భావించి ఇప్పటి వరకు ఎస్సీ వర్గీకరణ పై స్పందించని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాదిగలను ఓట్లు అడిగే హక్కు లేదని మా సమస్య పట్టని జగన్ మోహన్ రెడ్డి ఏ మొహం పెట్టుకొని మాదిగ పల్లెలకు ఎలా వస్తారో చెప్పాలని కచ్చితంగా ఈ ఎన్నికల్లో మాదిగల ఆగ్రహానికి గురి కాకతప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగపట్ల సింహాద్రి మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లెల తిరుమలేశు మాదిగ,స్థానిక టీడీపీ నాయకులు అంకి పెద్దయ్య మాదిగ,ఎంఎస్పీ మండల కన్వీనర్ బర్రె అర్జున్ మాదిగ,అమ్మనబ్రోలు నాగేష్ మాదిగ,గంగపట్ల జార్జీ మాదిగ,అంకి వెంకటేష్ మాదిగ,గంగపట్ల నాగరాజు మాదిగ,అంకి తిరుపాలు మాదిగ,అమ్మనబ్రోలు పెద సుబ్బరాయుడు,అంకి యోకోబు,గార్లపాటి నరసింహులు,దుద్దుకూరి నాగరాజు మాదిగ,అంకి వెంగబాబు,గ్రామంలో పెద్దలు యువకులు విద్యార్థులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు

## యువత కదలిరా... కాంగ్రెస్ పిలుస్తుంది-సోము. అనిల్ కుమార్ రెడ్డి



**సీతారామపురం( మేజర్ న్యూస్)** ఉదయగిరి నియోజకవర్గం లోని యువత చేయి చేయి కలిపి కాంగ్రెస్ పార్టీ వెంట నడవాల్సిన సమయం ఆసన్నమైందని ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు . బుధవారం రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా అనిల్ కుమార్ రెడ్డి మండల పరిధిలోని బసినేనిపల్లి, ఏసీ నగర్, అంకిరెడ్డిపల్లి, బాలాయపల్లి, గంగవరం ,నెమళ్లదిన్నె ,జయపురం ,మారం రెడ్డి పల్లి,నాగరాజు పల్లి ,గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ జూడో భారత్ యాత్రలో భాగంగా దేశమంతా తిరిగి అన్ని మతాల వారిని ,అన్ని ప్రాంతాల వారిని ,కలసి భారతదేశంలో నివసిస్తున్న అందరూ భారతీయులై మెలగాలనే సందేశాన్ని ప్రజలకు తెలిసేలా చేశారని తెలిపారు. ప్రస్తుతం దేశంలోనే నరేంద్ర మోడీ పరిపాలన కేవలం కొన్ని మతాల వారికి తొత్తుగా వ్యవహరిస్తూ దేశంలో కులమతాలను రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తుందన్నారు . మోడీ పాలనలో ధనవంతులు పారిశ్రామిక వేత్తలు అయ్యారని ,పేదవాడు అన్నానికి లేక అల్లాడుతున్నారని తెలిపారు. నీరవ్ మోది,లలిత్ మోడీ లాంటివారు పేద ప్రజల టాక్స్ ల ధనాన్ని లూటీ చేసి విదేశాలకు పోయారని తెలిపారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన నడుస్తుందని తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అసలైన వారసురాలు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డిని తెలిపారు. రాయలసీమ పౌరుషాన్ని మోదీ పాదాల కింద తాకట్టుపెట్టిన గొప్ప వ్యక్తి వైయస్ జగన్ అని తెలిపారు. ప్రధాని మోడీ మెడలు వంచి ప్రత్యేక హెూదా తెస్తానని 2019 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వేసే ప్రతి ఓటు బిజెపికి వేసినట్లేనని తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని చూస్తే, ప్రస్తుతం ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి నరేంద్ర మోడీని ప్రధానిగా చేయాలని చూస్తున్నారని ,దీని రాష్ట్ర ప్రజలు గుర్తించాలని తెలిపారు. 2024 ఎన్నికల్లో ఆటు చంద్రబాబును ఇటు వైఎస్ జగన్ ను ఇరువురిని చిత్తుచిత్తుగా ఓడించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని వైయస్ షర్మిల రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని తెలిపారు. ఉదయగిరిలో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఎంపీ అభ్యర్థి అయిన రాజు కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ రాజగోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కానాల హజరత్ య్యా ,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# కావలి నియోజకవర్గం

## నున్న మురళి టిడిపిలో చేరికతో 28వ వార్డులో వైసీపీ ఖాళీ.

**కావలిమేజర్ న్యూస్:** కావలి పట్టణంలో 28వ వార్డు వైసిపి ఇన్చార్జ్ నున్న మురళి వైఎస్ఆర్సిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు కావలి తెలుగుదేశం పార్టీ ముసునూరు కార్యాలయంలో రాష్ట్ర టిడిపి నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మన్నవరవిచంద్ర, అలాగే దేవరకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కావలి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి నున్నా మురళికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మొన్న వైసీపీ ఇన్చార్జిగా ఉన్న కోట వెంకట్ పసుపులేటి సుధాకర్ స్వతంత్ర అభ్యర్థి పార్టీలో చేరడం ఇప్పుడు 28 వడ్డీ ఇంచార్జిగా ఉన్న నున్న మురళి టిడిపిలో చేరడం అవార్డు పూర్తిగా వైసిపి ఖాళీ అయినట్టే చెప్పవచ్చు ఇలాగే చేరికలు తెలుగుదేశం పార్టీలో జోరు అందుకుని తెలుగుదేశం పార్టీ గెలుపుకు సోపానాలుగా ఉన్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీసీ కాలనీ వాసులు 100 మంది తెలుగుదేశం లో చేరిక



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీ వాసులు పంచాయతీ వార్డు సభ్యులు పప్పూరి వెంకటరత్నం గాలి శేషయ్య ఆధ్వర్యంలో కాకర్ల సురేష్ సోదరుడు కాకర్ల సునీల్ మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి సమక్షంలో సుమారు వందమంది తెలుగుదేశం పార్టీ తీర్థం తీసుకున్నారు వారందరికీ తెలుగుదేశం కండువాలు కప్పి సాదరంగా పార్టీల్లోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో కానీ ఉదయగిరి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ సంక్షేమ పథకాలు గాని చూసి పొందుతున్న ఫలితాలకు ఆకర్షితులై భవిష్యత్తులో మన వెంటే ఉండి అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని నమ్మకంతో తెలుగుదేశం పార్టీ పట్ల ఆకర్షితులు అవుతున్నారని తెలిపారు

### దుత్తలూరులో ఊపందుకున్న వైసీపీ ప్రచారం



**దుత్తలూరు మేజర్ న్యూస్.**దుత్తలూరు మండలంలోని తెడ్డు పాడు గ్రామం బుధవారం లో ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న దుత్తలూరు మండలం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ వాసుదేవరెడ్డి , జడ్పీటీసీ సభ్యురాలు లెక్కల లక్ష్మీకాంతమ్మ ఆధ్వర్యంలో తెండుపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక స్వాలంబన చేకూరిందన్నారు ఈ కార్యక్రమంలోజిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ అడుసుమల్లి శ్రీహరి నాయుడు, జిల్లా వానిజ్య విభాగం వైస్ ప్రెసిడెంట్ ఎల్ పి మాలకొండ రెడ్డి,కమ్మవారిపాలెం సొసైటీ చైర్మన్ తుమ్మల వెంగయ్య నందిపాడు సొసైటీ చైర్మన్ మండల శ్రీనివాసులు , బ్రహ్మేశ్వరం సర్పంచ్ మీసాల సుబ్బరాయుడు,సీనియర్ నాయకులు కండ్లగుంట వెంకట్ రెడ్డి, దొంతిరెడ్డి ఓబుల్ రెడ్డి, వల్లూరి వెంకటరెడ్డి, దుత్తలూరు ఎంపీటీసీ కాలిచెప్పిడి వెంకటేశ్వర్లు,నాయకులు తిరివీధి చెన్నకేశవులు, మేకపాటి మాలాద్రి నాయుడు, మస్తాన్, ఏడుకొండలు, పెద్దిరెడ్డి శ్రీనివాసులు, నాయకులు రాజమోహన్,ధనాల రవి, బంక వెంగల్ రెడ్డి, నాగుతు శ్రీనివాసులు, నాగోతు గోవిందు,కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి

## -అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా కావ్య.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలుగుదేశం, వైఎస్ఆర్, స్వతంత్ర అభ్యర్థి పోటాపోటీల మీద ప్రచారం కొనసాగిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గం లో ప్రచారం రూపొందుకున్నని చెప్పుకోవచ్చు కావలి నియోజకవర్గంలోని ప్రజలు కార్మికులు కర్షకులు మార్పు కోరుతున్నారు. సందేహం లేదని విశ్లేషకులు భావిస్తున్నారు. బుధవారం 29వ వార్డులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటిని దర్శించి తెలుగుదేశం పార్టీ చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని,వాటి గురించి వివరించి కరపత్రాలు పంచడం జరిగింది. అటు ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి రాష్ట్రంలో ప్రజలు మార్పును కోరుకుంటున్నారు. అలాగే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, కావలి నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి అవకాశం కల్పించి ఆశీర్వదించాలని అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో రామరాజ్యం, రావాలంటే ప్రజలు సుఖశాంతులు, సంతోషంగా,



ఉండాలంటే నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నియోజకవర్గం నుంచి నాకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో 29 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే రాష్ట్ర భవిష్యత్-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్.



**బోగోలు (మేజర్ న్యూస్):-** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని ఒక అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పొదలకూరి కళ్యాణ్ పేర్కొన్నారు.బుధవారం కావలి నియోజకవర్గం లోని బోగోలు, తిప్ప గ్రామాలలో ఆయన విస్తృతం గా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొదలకూరి కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా – ఆంధ్రుల హక్కు,ప్రత్యేక హెూదా వలన ఉపయోగాలను వివరించారు. ప్రత్యేక హెూదా కల్పించిన రాష్ట్రానికి కేంద్రం మెరుగైన సదుపాయాలు అందించేందుకు గ్రాంట్లు రూపంలో ఆర్థిక సాయాన్ని అందిస్తుందన్నారు . కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇస్తున్న నిధుల్లో 30 శాతం నిధులను మొదట ప్రత్యేక హెూదా కలిగిన రాష్ట్రాలకే పంచుతారన్నారు . ఆ తర్వాత మిగిలిన 70 శాతం నిధులను ఇతర రాష్ట్రాలకు అందిస్తారు. కేంద్ర ప్రభుత్వం పథకాల్లో 90 శాతం నిధులను గ్రాంట్లుగా.10 శాతం నిధులను ప్రత్యేక హెూదా కలిగిన రాష్ట్రాలకు క్రుణంగా ఇస్తారన్నారు.పన్నుల్లో మినహాయింపు కూడా వుంటుందన్నారు.పరిశ్రమలు పెట్టే వారికి రాయితీలిస్తారన్నారు . ప్రత్యేక హెూత్సాహకాలు కూడా అందించడం జరుగుతుందన్నారు . తద్వారా రాష్ట్రంలో ఎక్కువ పరిశ్రమలు రావడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. నిరుద్యోగ యువత రాష్ట్రంలో అధికమైందని నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు మెండుగా రావాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవు తుందన్నారు . కాంగ్రెస్ విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్కు ఒక అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోగోలు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేల్లపల్లి సురేష్, పార్టీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టీడీపీ అభ్యర్థులైన వేమిరెడ్డి కాకర్ల ను ఆశీర్వదించండి

## కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి

**జలదంకి, మే 01 మేజర్ న్యూస్ :-**నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ లని ఆశీర్వదించండి అంటూ కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13న జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి తన స్వగ్రామమైన జలదంకి మండలంలోని బ్రాహ్మణక్రాక లో ఎన్నికల ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామంలోని గడపగడపకు తిరుగుతూ సౌమ్యుడు, స్నేహ శీలి, ప్రజాసేవకులు ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ని అదే విధంగా ఉదయగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ ని అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వంటేరు మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్రం సుబిక్షంగా ఉంటుందని పెట్టుబడులతో పాటు పరిశ్రమలు వస్తాయని ఉపాధి అవకాశాలు మెరుగు అవుతాయని తెలిపారు. అదే విధంగా రైతాంగం కోసం సాగునీటి వనరులను అభివృద్ధి చేస్తారని ఆయన



అన్నారు. కాబట్టి రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు టిడిపి అభ్యర్థులను గెలుపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ ప్రచార కార్యక్రమం లో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వంటేరు జయచంద్రారెడ్డి, దేవరపల్లి రమణారెడ్డి, అక్కల శ్రీనివాసులు రెడ్డి, బ్రాహ్మణ కాక సర్పంచ్ ఇండ్ల సుధాకర్, బిజెపి జిల్లా నాయకులు మారెళ్ల బ్రహ్మారెడ్డి, టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

### కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన మేకపాటి అభినవ్ రెడ్డి



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి పట్టణంలోని గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల నుండి వైయస్సార్ సర్కిల్ వరకు ఉదయగిరి వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి కుమారుడు మేకపాటి అభినవ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ జరిగింది. అనంతరం ర్యాలీ కొనసాగింపులో బాణాసంచా పేలుళ్ల , నృత్యాల మధ్య బైక్ ర్యాలీ అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు మే 13న జరిగే ఎన్నికలు పేదలకు పెత్తందారులకు మధ్య జరుగుతున్న ఎన్నికలను పేద మధ్య తరగతి కుటుంబాల ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీని గెలిపించాలని కోరారు.

### తెలుగుదేశం ప్రభుత్వం వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది



**కలువాయ మేజర్ న్యూస్** తెలుగుదేశం ప్రభుత్వం వస్తే రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది తెలుగుదేశం నాయకులు తెలిపారు.కలువాయ గ్రామపంచాయతీలో ఎడ్ల వారి రైస్ మిల్ నుంచి సోమశిల రోడ్లో టిడిపి ప్రచారం నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారంముమ్మరం చేశారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో వివరిస్తూ, సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. వెంకటగిరి తెలుగుదేశం అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణను, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ ను అత్యధిక మెజారిటీలతో గెలిపించాలని కోరారు బీసీల ఐక్యంగా పార్టీకి అండగా నిలవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు గోనుగుంట్ల వెంకటేశ్వర్లు నాయుడు, మాజీ మండల ఉపాధ్యక్షులు చల్లా బుజ్జి రెడ్డి,, నియోజకవర్గ కార్యదర్శి గడ్డం కిషోర్ రెడ్డి, అల్లం పాటు వేణుగోపాల్ రెడ్డి జగదల్ , శివారెడ్డి, టౌన్ అధ్యక్షులు చిల్లకూరు ప్రసాదు, సోమయాదవ్, శ్రీనివాసులు రెడ్డి, మల్లికార్జున యాదవ్, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## మేము రాగానే ఇళ్ల స్థలాలు ఇస్తాం.



**ముత్తుకూరు మే 1 (మేజర్ న్యూస్)** టిడిపి అధికారంలోకి రాగానే అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం దమ్మాయి పాలెం గ్రామపంచాయతీలో టిడిపి ఎన్నికల ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు. స్థానిక నాయకులు పడాలనరసారెడ్డి, మాజీ సర్పంచ్ మోడెం రామచంద్రారెడ్డి , వెంకటేశ్వర్లు కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షణ చేశారు. పంచాయతీ పరిధిలోని అన్ని వీధుల్లో సోమిరెడ్డి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అయిదు సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిందన్నారు. టిడిపి ఎన్నికల మేనిఫెస్టో చూసి వాళ్లకు వణుకు వస్తుందని మాజీ మంత్రి సోమిరెడ్డి విమర్శించారు. కచ్చితంగా సర్వేపల్లి లో విజయం సాధిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, తెలుగుయువత అధ్యక్షుడు మునిరెడ్డి , పార్టీ సీనియర్ నాయకులు రవికుమార్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వివిధ గ్రామాల కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎక్కడికి వెళ్ళినా అదే అభిమానం... అదే ఆప్యాయత

**.. సర్వేపల్లి లో భారీ మెజారిటీ లక్ష్యంగా కాకాని అడుగులు**

**ఈదగాలి గ్రామంలో ఎన్నికల ప్రచారం**



**వెంకటాచలం (మేజర్ న్యూస్ )**వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. గత ఐదు సంవత్సరాలుగా సర్వేపల్లి నియోజకవర్గం లో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి కాకాని ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చేస్తున్న కృషిని వివరించారు. అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని మరోసారి దీవించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# అందరికీ ఆమోదయోగ్యంగా ఎన్నికల హామీలు.

**మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.**

**ముత్తుకూరు మే 1( మేజర్ న్యూస్)** అందరికీ ఆమోదయోగ్యంగా తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ప్రవేశపెట్టిందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం వల్లూరు గ్రామ పంచాయితీ పరిధిలోని దళితవాడ, రావిపాడు, వల్లూరు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వల్లూరులో జరిగిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సోమిరెడ్డి మాట్లాడారు. వైకాపా నాయకులకు టిడిపి మేనిఫెస్టో చూసి ఆందోళనగా ఉన్నారని ఆయన విమర్శించారు. ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని మేనిఫెస్టో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ , మత్స్యకార సంఘం



నాయకులు అక్కయ్య గారి ఏడుకొండలు , స్థానిక నాయకులు వల్లూరు మోహన్ రావు, పల్లికొండశీనయ్య , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భారీ మెజారిటీ సాధించేందుకు కృషి చేస్తాం: పాపిరెడ్డిపాలెం వైసీపీ నాయకులు

**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్ :** తోటపల్లి గూడూరు మండలం పాపిరెడ్డిపాలెం గ్రామంలో వైసీపీ నాయకులు రెండో విడత ఎన్నికల ప్రచారం నిర్వహించారు.దువ్వూరు శివకుమార్ రెడ్డి,తిరువళ్ళూరు ఈశ్వరయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని గమళ్ళపాలెం, పల్లెపాలెం,హరిజనవాడ, అరుంధతివాడ, సంఘం, ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను అందజేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు.అనంతరం వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కంటే భారీ మెజారిటీతో సర్వేపల్లి నియోజకవర్గ అభ్యర్థి కాకాని గోవర్ధన్ రెడ్డిని గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి మండలం ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైన్లు, సాగునీరు, జగనన్న పక్కా గృహాలు ఇలా అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన కాకాని గోవర్ధన్ రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలోదువ్వూరు నారాయణరెడ్డి,వెంకటేశ్వర్లు, రాధయ్య, వెంకట కృష్ణయ్య,



వెంకటరామయ్య, ధర్మయ్య, మోహన్,గొల్లపూడి శ్రీను,భాస్కర్, చిన్న, శ్రీకాంత్,రమణయ్య,దేవయ్య,కోసూరు శీనయ్య,చింతా పోలమ్మ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హైలెవల్ కెనాల్ పూర్తి చేసేదే మేమే

**- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి**

**- పదేళ్లుగా ఉండి మేమేం చేసాము ప్రజలందరికి తెలుసు**

**- హైలెవల్ కెనాల్ ఆలోచన మా తండ్రి రాజమోహన్ రెడ్డిదే**

**- సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలి**

**- మర్రిపాడులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం**

**మర్రిపాడు మేజర్ న్యూస్:**మెట్ట నియోజకవర్గాలకు సాగు, తాగునీటిని అందించే హైలెవల్ కెనాల్ పూర్తి చేసేది మేమేనని, ప్రజలందరికి జగనన్న మాటగా చెబుతున్నానని, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల వ్యవధిలోనే పూర్తి చేస్తామని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆయన బుధవారం మర్రిపాడు మండలం పెగళ్లపాడు, ఇర్లపాడు, నన్నువారిపల్లి, అల్లంపాడు పంచాయతీలలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మేకపాటి పాల్గొన్నారు. మహిళలు మంగళహారతులు ఇస్తూ ఎమ్మెల్యే మేకపాటికి ఆయా గ్రామాలలో ప్రచార కార్యక్రమాలకు ఘన స్వాగతం పలికారు. మెనిఫెస్టోలో సైతం పెట్టించారని, సోమశిల ద్వారా మర్రిపాడుకు సాగునీటిని అందించాలని సూచించడంతో హైలెవల్ ఆలోచన చేశారని, నాలుగు నెలల వ్యవధిలోనే ప్రాజెక్ట్ పనులు ప్రారంభించారని, అనంతరం ఆయన మరణించడంతో పనులు నిలిచిపోయాయని, మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో పనులు వేగం పుంజుకోవడంతో మా సోదరుడు దివంగత మంత్రి రెండవ విడత పనులను కూడా ప్రారంభించారని అన్నారు. హైలెవల్ కెనాల్ పనుల్లో వేగం తగ్గడానికి కారణం అప్పట్లో నరిగా భూ సేకరణ పనులు జరగక, నష్టపరిహారం అందించక ఇలాంటివి జరిగాయన్నారు. తాను శాసనసభ్యునిగా గెలుపొందిన ఆనంతరం



ఆరు నెలల వ్యవధిలోనే భూసేకరణకు సంబంధించిన పనులను జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఓ కొలిక్కి తీసుకొచ్చామని, త్వరలోనే భూసేకరణకు సంబంధించి రైతులు కోరిన విధంగా నష్టపరిహారం చెల్లించి పనులు చేపట్టే విధంగా చూస్తామని అన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమం అందచేస్తున్న వాలంటీర్లపై ఆరోపణలు చేసి ఎన్నికల సమయంలో వారి సేవలను సైతం అడ్డుకున్నారని, ఇలాంటివన్ని చూస్తే చంద్రబాబునాయుడు మదిలో మళ్లీ జన్మభూమి కమిటీలను తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నారన్నారు. మాఫీ, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, ఇంటింటి మహాలక్ష్మి లాంటి 600 పథకాలతో ప్రజల ముందుకు వచ్చి ఏ ఒక్క హామిని నెరవేర్చలేదని, మళ్లీ మెనిఫెస్టోతో ముందుకు వస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. జగనన్న ప్రభుత్వం ప్రతి ఒక్కరికి మంచి జరిగిందని, మంచి జరిగి ఉంటే మాత్రం వైఎస్సార్సీపీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరుతున్నామని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ మెనిఫెస్టోను ప్రజలందరూ విశ్వసిస్తున్నారని, ప్రతిపక్ష టీడీపీ మెనిఫెస్టోను కూటమి పార్టీలే నమ్మడం లేదని, ప్రజలు ఎలా నమ్ముతారని అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## ఆనం వేమిరెడ్డిల గెలుపు కోసంఏఎస్ పేటలో విస్తృతంగా టిడిపి ప్రచారం



**అనుమసముద్రం పేట మేజర్ న్యూస్**

ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి టిడిపి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ల గెలుపు కోసం ఏఎస్పేట మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు టీడీపీ మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు పర్యవేక్షణలో గ్రామ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఏఎస్ పేట లో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ఏ ఎస్ పేట సర్పంచ్ భర్త షేక్ జిలాని భాష,ఏఎస్ పేట బిట్-1 ఎంపీటీసీ భర్త మునీర్, బిట్ -2ఎంపీటీసీ భర్త షేక్ అష్ఫల్, మాజీ సర్పంచ్ డాక్టర్ షేక్ ఖాజామీయా మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర బాషా, నీలం గోవిందయ్య, సయ్యద్ మహబూబ్ బాషా, షేక్ మస్తాన్, ఉంగరాల కాలేషా, షేక్ యస్దాని భాష, సయ్యద్ రఫీ, షేక్ నజీర్ అహ్మద్, సయ్యద్ షఫీ, అస్మత్, షేక్ కలాం, షేక్ రహమత్ నవాజ్, సయ్యద్ షకిల్, సయ్యద్ జాకీర్ , షేక్ జంషీద్ ,లాహేక్, జన్నత్ హుస్సేన్, సుబహని, అస్లం,అర్షద్, షేక్ వసీం, షేక్ ఫరీద్, షేక్ రహమత్ బాషా, సలీం,తెలుగుదేశం, జనసేనా , భాజపా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సాగరంలో వైసీపీ పార్టీ ఎన్నికల ప్రచారం



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన అనంతసాగరంలోని ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీలో బుధవారం సీనియర్ నాయకులు సద్ద రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగింది. గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. మొదటి ప్రాధాన్యత ఓటు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. మండల యువజన విభాగం అధ్యక్షుడు నాగేంద్ర రెడ్డి, కేత ప్రదీప్, వినోద్, శ్రీనివాసులు, సుజిత్ కుమార్, అబ్దుల్, ఊటుకూరు కృష్ణయ్య, గణేష్, మాధవ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# యువతకు గ్యారెంటీ చంద్రబాబే...





- నేను ఈ స్థాయిలో ఉన్నానంటే నారాయణ మాస్టారే
- నెల్లూరుని అభివృద్ధి చేసింది నారాయణే...
- ఎంత అభివృద్ధి చేశారో ప్రజలందరికి తెలుసు
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టు ఏర్పాటు చేశాం
- నిరుపేదల కోసం 43వేల టిడ్కో గృహాలను కట్టించాం
- పెండింగ్ పనులను పూర్తి చేయలేని దద్దమ్మ ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం
- అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో నెల్లూరులో విమానం ల్యాండ్ చేస్తాం
- కేవలం ఒక్క నెల ఓపిక పట్టండి
- అధికారంలోకి వచ్చేది ఏన్డీఏ కూటమి ప్రభుత్వమే
- రాగానే...ఫస్ట్ సంతకం మెగా డీఎస్సీ పైనే
- పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి
- యువత భవిష్యత్‌కు చంద్రబాబే గ్యారెంటీ
- వైసీపీ భూస్థాపితం కోసమే పొత్తు...
- సీఎం జగన్, వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, నాయకులపై సెటైర్లు
- విజయసాయిరెడ్డి ఏ2 అంటూ ధ్వజం
- వేమిరెడ్డి, నారాయణ, శ్రీధర్‌రెడ్డిలను గెలిపించాల్సిన బాధ్యత మనదే
- నెల్లూరు యువగళంలో యువతీ యువకులతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముఖాముఖి
- యువత ప్రశ్నలకు లోకేష్ జవాబులు
- భారీగా తరలి వచ్చిన యువత
- యువతతో సెల్ఫీ దిగిన లోకేష్
- పాల్గొన్న వేమిరెడ్డి, నారాయణ, అజీజ్, కోటంరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, తాళ్లపాక, పట్టాభిరామిరెడ్డి, రూప్‌కుమార్ యాదవ్, గిరిధర్‌రెడ్డి, టీడీపీ ముఖ్య నేతలు

**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**నెల్లూరు వీఆర్సీ మైదానంలో మంగళవారం యువగళం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విచ్చేశారు. ఈ సందర్భంగా లోకేష్ కి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, టీడీపీ నేతలు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, రూప్ కుమార్ యాదవ్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు ఘన స్వాగతం పలికారు. యువగళం కార్యక్రమానికి భారీగా యువతీ యువకులు తరలి వచ్చారు. అనంతరం నారా లోకేష్ మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే మాజీ మంత్రి పొంగూరు నారాయణ నాయకత్వంలో నెల్లూరు నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఎంత అభివృద్ధి చేశారో కూడా ప్రజలందరికి బాగా తెలుసున్నారు. ముఖ్యంగా దోమలు లేని నెల్లూరు నగరంగా మార్చేందుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టును తీసుకువచ్చారన్నారు. అలాగే నిరుపేదల కోసం 43వేల టిడ్కో గృహాలను హై టెక్నాలజీ తో నిర్మించారన్నారు. కానీ ఆ తరువాత వచ్చిన దద్దమ్మ ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం వాటిని పూర్తి చేయలేకపోయిందని మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూడేళ్లలో నెల్లూరులో విమానం ల్యాండ్ చేస్తామని యువతకు లోకేష్ హామీ ఇచ్చారు. ఒకే ఒక్క నెల మాత్రమే ప్రజలందరూ ఓపిక పట్టాలని, అధికారంలోకి వచ్చేది ఎన్టీఏ కూటమి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే ఫస్ట్ సంతకాన్ని సీఎంగా చంద్రబాబునాయుడు మెగా డీఎస్సీ ఫైల్ పైనే చేస్తారని భరోసా ఇచ్చారు. యువత భవిష్యత్ చంద్రబాబు నాయుడే గ్యారెంటీ అన్నారు. అదే విధంగా నెల్లూరులో ఆగిపోయిన పెండింగ్ వర్క్ లన్నీ నారాయణ పూర్తి చేస్తారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం భూస్థాపితం కోసమే పొత్తు పెట్టుకున్నామని స్పష్టం చేశారు. నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకే మా నారాయణ మాస్టారే కారణమన్నారు. నాకు ఎంతో నేర్పించారని కొనియాడారు. మా నారాయణ మాస్టార్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని యువతను ఆయన కోరారు. రానున్న మన ప్రభుత్వంలో తాడేపల్లి కార్పొరేషన్‌ని, నెల్లూరు కార్పొరేషన్‌ని ఇద్దరం పోటీ పడి మరి అభివృద్ధి చేస్తామన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సొంత నిధులతోపాటు రాజ్యసభ నిధులను కూడా భారీగా తీసుకువచ్చి ఎన్నో సేవా కార్యక్రమాలు, అభివృద్ధి చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం విధానాలు నచ్చకనే టీడీపీలోకి వచ్చారన్నారు. వేమిరెడ్డిని ఎంపీగా కూడా ప్రజలందరూ అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. హైదరాబాద్, సికింద్రాబాద్ ఎలానో నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ అలా అన్నారు. ట్రిబుల్ ఇంజన్ ఉంటే ఎంత స్పీడ్ ఉంటుందో మీ అందరికి తెలుసని...అందుకే ఈ ముగ్గురు మీ ముందున్నారని...వారిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. యువత ముఖాముఖి కార్యక్రమంలో... యువతీ యువకులు పలు ప్రశ్నలను వేశారు...వాటన్నింటిని నారా లోకేష్ సమాధానాలు చెప్పారు. యువగళంలో... సీఎం జగన్, వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలపై తనదైన శైలిలో సెటైర్లు వేశారు. నెల్లూరు వైసీపీ ఎంపీగా పోటీ చేస్తోన్న విజయసాయిరెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. చివరగా లోకేష్, నారాయణ, వేమిరెడ్డి, కోటంరెడ్డిలు యువతతో సెల్ఫీ దిగారు. దీంతో వీఆర్సీ మైదానం యువత ఈలలు,కేకలతో దద్దరిల్లిపోయింది.

## పిల్లలకు ఇచ్చే ఆస్తి విద్య మాత్రమే

### - వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల

**నెల్లూరు రూరల్ ( మేజర్ న్యూస్ )** అన్ని ప్రాంతాలు మంచి అభివృద్ధి సాధించాలంటే ప్రతి ఇంట్లో పిల్లలు చక్కగా మంచి చదువులు చదువుకోవాలన్న చక్కటి ఆలోచనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వబడుల రూప్ రేఖల దిశ దశలను మార్చే విధంగా కార్యక్రమాలను చేయడం జరిగిందని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపురు గ్రామంలో నెల్లూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీ



గెలిపించాలని మాజీ డిసిసిబి చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం జెసిఎస్ అధ్యక్షులు చేవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గం పరిశీలకు మల్లు సుధాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, సిహెచ్ హరిబాబు యాదవ్, బద్దెపూడి రవీంద్ర, వేమిరెడ్డి హరిశివారెడ్డి సౌత్ మోపూర్ గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## లోకేష్ బాబుకి స్వాగతం పలికిన వేమిరెడ్డి, రూప్ కుమార్ యాదవ్

**నెల్లూరు (మేజర్ న్యూస్)**యువతతో ముఖాముఖి సమావేశ ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు కు విచ్చేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో తెలుగుదేశంపార్టీ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ పి.రూప్ కుమార్ యాదవ్ లు నెల్లూరు నగరంలోని పిఎస్ఆర్ కళ్యాణమండపం వద్ద బుధవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు నారా లోకేష్ కు



పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రూప్ కుమార్ యాదవ్ చేస్తున్న కృషిని నారా లోకేష్ ప్రశంసించారు. గతంలో ఇప్పుడు లేనివిధంగా తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లాలో ప్రభంజనం సృష్టించబోతుందని ఈ సందర్భంగా నారా లోకేష్ వ్యాఖ్యానించారు.. ఇదే స్ఫూర్తితో పనిచేయాలని నారా లోకేష్ వారికి సూచించారు

## అభ్యర్థుల సమక్షంలో ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్ )**సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈవిఎంలను ర్యాండమైజేషన్ చేసి పోలింగ్ కేంద్రాలకు కేటాయింపు ప్రక్రియను అభ్యర్థులు, నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ నితిన్ సింగ్ బదౌరియా, ఐ.ఏ.యస్., సమక్షంలో, అభ్యర్థుల అంగీకారంతో సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., పూర్తి చేశారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ విభాగంలో ఎన్నికల అభ్యర్థులతో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. సమావేశంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఎన్నికల సంఘం విధి విధానాలను ఆర్.ఓ వివరించారు. నగర నియోజకవర్గ పరిధిలోని 248 పోలింగ్ కేంద్రాలకు కేటాయించాల్సిన ఈవిఎం లను వాటి సీరియల్ నెంబర్ల ఆధారంగా అభ్యర్థులంతా ఎంచుకున్న సెట్ ను అందరి సమక్షంలో ఫైనల్ చేశారు. అనంతరం ఫైనల్ చేసిన ఈవిఎం లకు వాటికి సంభందించిన వివరాల పత్రాలను అభ్యర్థులకు అందజేశారు. హెూమ్ ఓటింగ్ కు సంభందించిన రూట్ మ్యాప్ ను అభ్యర్థులకు వివరించారు

## 23వ డివిజన్లో 50 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నెల్లూరు ( మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 23వ డివిజన్ నుండి పరుచూరి విజయకుమార్ ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు మంగళవారం స్వచ్ఛందంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. 23 డివిజన్ కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి తదితరుల సహకారంతో 50 కుటుంబాల వారు స్వచ్ఛందంగా నెల్లూరులో అభివృద్ధిని ఆకాంక్షించి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. పార్టీల చేరిన ప్రతి ఒక్కరిని మనస్పూర్తిగా అభినందిస్తూ పార్టీ కండువా కప్పి సాదరంగా వైసీపీలోకి ఆహ్వానిస్తున్నట్లు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. సముచితమైన స్నానం కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ వెంకయ్య, రమణయ్య, సుధాకర్, భూదేవమ్మా, ప్రసాద్, రసూల్, దేవన్న తదితరులతోపాటు 22వ డివిజన్ కార్పొరేటర్ మూలే విజయభాస్కర్ రెడ్డి, వైసీపీ ముఖ్యనాయకులు పామూరు మస్తాన్ రెడ్డి, వేమిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, చెన్నారెడ్డి హరిచంద్రారెడ్డి, మొయిద్దీన్, 23వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగరంలో కేంద్ర సాయుధ బలగాలు కవాతు

### - ధైర్యంగా ఓట్లు వినియోగించుకోండి

### - జిల్లా ఎస్పీ హాఫీజ్ సూచన



**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నెల్లూరు నగరం తో పాటు జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలలో కేంద్ర సాయుధబలగాలు(సిఐఎస్ ఎఫ్), స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్(పోలీసు కవాతు) నిర్వహిస్తున్నట్లు జిల్లా యస్.పి. కె ఆరీఫ్ హాఫీజ్ తెలిపారు తెలిపారు. ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ఓటర్లకు ధైర్యం, చైతన్యవంతులను చేస్తున్నామన్నారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు.